నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక




PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 3 | సంచిక: 182 | శుక్రవారం, 25 అక్టోబర్, 2024 | పేజీలు - 8 | వెల : 3/-

## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఖన్నా

- జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
- నవంబర్ 11న సీజేఐగా ప్రమాణ స్వీకారం చేయనున్న జస్టిస్ ఖన్నా
- నవంబర్ 10న ముగియనున్న జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం



## వయసు నిర్ధారణకు ఆధార్ చెల్లుబాటుపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పు

- పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది.
- 2015లోని సెక్షన్ 94 ప్రకారం చనిపోయిన వ్యక్తి పుట్టిన తేదీని స్కూల్ సర్టిఫికెట్ల ఆధారంగా నిర్ణయించాలని స్పష్టం
- సుప్రీంకోర్ట్ తీర్పుతో బాధిత కుటుంబానికి రూ.19.35 లక్షల పరిహారం అందనుంది.



## దీపావళి పండుగ వేళ 7 వేల స్పెషల్ ట్రైన్స్

- తెలంగాణ, ఏపీ సహా ఆ రాష్ట్రాల ప్రజలకూ లబ్ధి..!
- అందులో ప్రత్యేకంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 1400 స్పెషల్ ట్రైన్లు నడిపించనున్నట్లు స్పష్టం చేశారు
- అదనంగా 2 లక్షల మంది ప్రయాణికులు లబ్ధి పొందనున్నారు.



# తెలంగాణ కేబినెట్ భేటీపై సర్వత్రా ఉత్కంఠ

- రైతులకు, ఉద్యోగులకు సంబంధించి కీలక నిర్ణయాలు
- కేబినెట్ భేటీ తర్వాత ప్రకటించే అవకాశం
- ముఖ్యంగా.. రైతులు, ప్రభుత్వ ఉద్యోగులకు భారీ శుభవార్తలు చెప్పే అవకాశం ఉన్నట్లు సమాచారం.
- అక్టోబర్ జీతంతో పాటు రెండు డీఏలు ఇచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.
- రుణమాఫీతో పాటు రైతు భరోసాపై కూడా ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం



అక్టోబర్ 26వ తేదీన జరగబోయే తెలంగాణ మంత్రివర్గ సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## వికసిత్ భారత్ లక్ష్యం కావాలి

- మహిళా సాధికారతతోనే భవిష్యత్ అభివృద్ధి
- ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ




సూర్యాపేట(కలెక్టరేట్), అక్టోబరు 24 : భారతదేశం 2047 నాటికి అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని, అదే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆకాంక్షించారు. గురువారం సూర్యాపేట జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్‌లో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం సమావేశ మందిరంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

# పరి'శ్రమ' వృథా!

## పారిశ్రామిక అభివృద్ధికి విఘాతం

భూపాల పల్లిటౌన్, అక్టోబరు 24: దేశాభివృద్ధికి పరిశ్రమలు పట్టుగొమ్మలు. వాటి స్థాపన తోనే ఆర్థిక పురోగతి సాధ్యమని ప్రభుత్వాలు చెబు తుంటాయి. అందుకు ఔత్సాహికులకు ప్రోత్సహకాలు అందిస్తు న్నామని చెప్పుకుంటాయి. తద్వారా నిరుద్యోగ సమస్యలను రూపుమాపేందుకు కృషి చేస్తున్నామని అంటుంటాయి. అయితే.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థ తి అందుకు భిన్నంగా ఉంది. పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహకాలు ఆచరణలో కానరావడం లేదు. రాయతీ లు రాక ఔత్సాహికులకు నిరాశ, నిస్పృహలకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి.




- ఘాతం ఔత్సాహికులకు అందని ప్రోత్సాహం
- ఏళ్లతరబడి సబ్సిడీల కోసం ఎదురుచూపులు
- ప్రభుత్వాల నిర్లక్ష్యం..నిరుద్యోగులకు శాపం
- నిరాశ నిస్పృహల్లో భూపాలపల్లి జిల్లా యువత

## ధరల మోత



జగిత్యాల, అక్టోబరు 24 జిల్లాలో దీపా వళి టపాసుల ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. టపాసుల ధ రలు ఆకాశాన్నంటడంతో వినియోగదారులు నిరుత్సాహా నికి గురవుతున్నారు. పండుగ పూట పటాకులు కాలుద్దామంటే జేబులు గుల్ల అవుతాయని ఆందోళన చెందుతున్నారు. చిన్న పెద్ద వృద్ధులతో సహా ఏదో ఒక టపా సులు కాల్చి ఆనంద పడుతుంటారు. ఇక పిల్లలైతే ఈ పండుగ ఎప్పుడోస్తుందని ఎదురు చూస్తుంటారు. చేతిలో డబ్బులు లేకపోయినా ఎలాగో అలా టపాసులు కొంటా రు. టపాకాయల అమ్మకాలు జరిగేది మూడు, నాలుగు రోజులు అయినప్పటికీ రూ. కోట్లలోనే లావాదేవీలు ఉం టున్నాయి. ఈ డిమాండ్‌ను క్యాష్ చేసుకునేందుకు రెగ్యు లర్ లెసెన్స్ వ్యాపారులు కాకుండా తాత్కాలిక లెసెన్స్‌లు పొంది దుకాణాలు పెట్టే వ్యాపారుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. అనధికార లెక్కల ప్రకారం జిల్లాలో రూ. 70 లక్షల నుంచి రూ. కోటి పైనే ఈ వ్యాపారం ఉం టుందని అంచనా ఉంది. అత్యధికంగా జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి తదితర పట్టణాలలో సా గుతుంది. తరువాత మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాం తాల్లో కూడా ఎక్కువగానే ఉంటుంది.




- కార్మికులకు అండగా లేబర్ కార్డులు
- జిల్లాలో 82,540 మంది పేరు నమోదు
- ప్రమాద మరణానికి రూ.6.30 లక్షల పరిహారం
- సాధారణ మరణానికి రూ.1.30 లక్షలు
- ఇప్పటివరకు 2,802 కార్మికుల కుటుంబాలకు ప్రయోజనం

బచ్చన్నపేట, అక్టోబరు 24 : భవన, నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కు ప్రభుత్వం అందిస్తున్న లేబర్ గుర్తింపు కార్డులు కుటుంబాల్లో ధీమాను కల్పిస్తున్నాయి. కార్మికులను ఆదుకునేందుకు ప్రభుత్వం అ పథకాన్ని అమలుచేస్తోంది. 18 నుంచి 60ఏళ్ల వయస్సు కలిగిన భవన నిర్మాణ కార్మికులు అర్హు లవుతారు. ఈ చట్టం కింద ఇప్పటి వరకు జనగామ కార్మిక కార్యాలయంలో 82,540 మంది భవన నిర్మాణ కార్మికులుగా నమోదయ్యారు. ఇందులో పురు షులు 43,036, మహిళలు 39,504 మంది ఉన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే ఈ కార్డులు కార్మికులకు తప్పని సరి. తాపిమేస్త్రీలు, వండ్రంగి, వెల్డిం గ్, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, పెయింటర్లు, టైల్స్, వడ్డెర లు, ఇతర నిర్మాణాలలో పనిచేసే కార్మికులకు లేబర్ కార్డులను కార్మిక శాఖ ద్వారా జారీ చేస్తున్నారు. 1996 లో చట్టం అమల్లోకి రాగా, ఇప్పటి వరకు జనగామ జిల్లాలో సహజ మరణం పొందిన 756 మంది కార్మి కుల కుటుంబాలకు రూ.1.30 లక్షల చొప్పుల లబ్ధి చేకూ రింది. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని కుమార్తె ల వివాహాలకు 995 మందికి రూ.30వేల చొప్పున సంక్షే మ మండలి ద్వారా లబ్ధి పొందారు.

## మెట్రో స్టేషన్ అడ్డాగా గలీజ్ పనులు

- స్థానికుల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన పోలీసులు
- కూకట్ పల్లి గర్ల్స్ పేరుతో బహిరంగంగా వ్యభిచారం
- బహిరంగంగానే.. వచ్చీపోయే వారితో భేరాలాడుతూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు.
- సుమారు 38 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.



# పరి'శ్రమ' వృథా!

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 24 దేశాభివృద్ధికి పరిశ్రమలు పట్టుగొమ్మలు. వాటి స్థాపన తోనే ఆర్థిక పురోగతి సాధ్యమని ప్రభుత్వాలు చెబు తుంటాయి. అందుకు ఔత్సాహికులకు ప్రోత్సహ కాలు అందిస్తు న్నామని చెప్పుకుంటాయి. తద్వారా నిరుద్యోగ సమస్యలను రూపుమాపేందుకు కృషి చేస్తున్నామని అంటుంటాయి. అయితే.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థ తి అందుకు భిన్నంగా ఉంది. పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహకాలు ఆచరణలో కానరావడం లేదు. రాయతీ లు రాక ఔత్సాహికులకు నిరాశ, నిష్పృహలకు గురవుతున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి. పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పడిన భూపాలపల్లి జిల్లాలో నాలుగేళ్లుగా స్వయం ఉపాధికోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు సబ్సిడీలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిశ్రమల స్థాపనకు ఈ నాలుగేళ్లకాలంలో ఔత్సాహికులకు సంబంధిత శాఖకు 300 మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 216 మందికి సబ్సిడీలు పెండింగ్‌లోనే ఉన్నాయి. దీంతో పాత వారిని చూసి కొత్తవారెవరూ పరిశ్రమల శాఖ నుంచి లబ్ధిపొందేందుకు ఆసక్తి చూపడం లేదు. పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులకు ప్రభుత్వం రాయితీలతో రుణాలు మంజూరు చేస్తుంది. ఒక్కో యూనిట్‌కు రూ. 50 వేల నుంచి రూ. 3 కోట్ల లబ్ధి పొందే అవకాశం ఉంది. ఇందులో ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు 45 శాతం, మిగతా వారికి 25 శాతం సబ్సిడీ ఉంటుంది. ఈ రుణాలతో చిన్న, పెద్ద తరహా పరిశ్రమల స్థాపనే కాకుండా వాహనాలు కొనుగో లు చేసి నిర్వహించుకొనే అవకాశం ఉంది. రైస్‌మి ల్లులు, విత్తన శుద్ధికేంద్రా లు, పాల ఉత్పత్తి కేంద్రా లు, జిన్నింగ్ మిల్లులు, ఇటుకల తయారీ కేంద్రాలు, పిండి గిర్నీలు, విస్తారాకుల తయారీ కేంద్రాలు తదితర పరిశ్రమలు స్థాపించుకోవచ్చు. ఇల్లాలో ఈ తరహా పరిశ్రమలు సుమారు 450 ఉన్నాయి. ఇంకా కొత్తగా 300 పైచిలుకు దరఖాస్తులు నాలుగేళు ్లగా పెండింగ్‌లో ఉన్నాయి. సబ్సిడీల జారీలో అలసత్వం వహించడం వల్ల పరిశ్రమల స్థాపనకు ఆటంకాలు ఏర్పడుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమల శాఖ నుంచి సబ్సిడీలు పొందడానికి ప్రతి ఏడాది వందల సంఖ్యలో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుంటారు. కానీ అధికారులు మాత్రం అందులో కొన్నింటిని మాత్రమే స్వీకరిస్తారు. సబ్సిడీ రుణం మంజూరైనప్పటికీ ఏళ్ల తరబడి వేచిచూడాల్సి వస్తోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2021ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రుణాలు పొందిన 122 మంది ఎస్టీలు, 94 మంది ఎస్సీలకు, ఇద్దరు జనరల్ నిరుద్యోగులకు సుమారు రూ. 17.50కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# దీపావళి పండుగ వేళ 7 వేల స్పెషల్ ట్రైన్స్

దేశంలో పండుగల సీజన్ నడుస్తోంది. మొన్నటివరకు బతుకమ్మ, దసరా పండుగలు ఘనంగా జరగ్గా.. ఇప్పుడు దీపావళితో పాటు ఛత్ పండుగలు వస్తున్నాయి. ఈ క్రమంలో.. ఆయా నగరాల్లో ఉద్యోగాలు చేసుకునే వాళ్లు సొంతూళ్లకు పయనమవుతున్నాయి. ఈ క్రమంలోనే.. రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. బతుకమ్మ, దసరా పండుగల కంటే.. దీపావళి పండుగను దేశమంతా ఘనంగా నిర్వహించుకుంటారు. ముఖ్యంగా నార్త్‌లో ఘనంగా జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ.. ఏకంగా 7 వేల స్పెషల్ ట్రైన్లను నడిపించాలని నిర్ణయించింది. ఇందులో.. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 1400 ప్రత్యేక రైళ్లను నడిపించనుండగా.. ఉత్తర మధ్య రైల్వే పరిధిలో 3050 స్పెషల్ ట్రైన్స్‌ను నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్ల ద్వారా అదనంగా మరో 2 లక్షల మంది.. రైళ్లలో ప్రయాణించే అవకాశం ఉంటుంది. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. గురువారం (అక్టోబర్ 24న) రోజున మీడియా సమావేశంలో ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రత్యేక రైళ్ల వల్ల.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలతో పాటు.. బిహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల వారికి కూడా లబ్ధి చేకూరనుంది. అయితే.. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని తిరుపతి, నిజాముద్దీన్, విశాఖపట్నం, గోరఖ్‌పూర్, అగర్తలా, రక్సౌల్, నాగర్‌సోల్, దానాపూర్, సంత్రాగచి, శ్రీకాకుళం వంటి స్టేషన్లు ఉండే రూట్లలో ఈ స్పెషల్ ట్రైన్లను నడిపించనున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అయితే.. ప్రతి సంవత్సరం దీపావళి, ఛత్ పండుగల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు వివరించిన కేంద్ర మంత్రి.. గతేడాది కంటే ఈసారి ప్రత్యేక రైళ్ల సంఖ్యను పెంచినట్టు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అయ్యప్ప భక్తులు చేపట్టనున్న శబరిమల యాత్ర కోసం ప్రత్యేకంగా.. భారత్ గౌరవ్ రైలును నడుపుతున్న ఇప్పటికే ఐఆర్సీటీసీ ప్రకటించింది. ఈ ప్రత్యేక ట్రైన్ ప్యాకేజీలో.. శబరిమల అయ్యప్ప దేవాలయంతో పాటు.. ఛొట్టనిక్కారా దేవి ఆలయాలు కూడా దర్శించుకునే అవకాశం ఉంటుంది. నవంబరు 16వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక రైలు.. తెలంగాణ, ఏపీలోని 10 రైల్వే స్టేషన్లలో ఆగనుంది. నల్గొండ, పిడుగురాళ్ల, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరులో ఈ రైలుకు స్టాప్స్ ఉన్నాయి. మొత్తంగా 4 రాత్రులతో 5 రోజుల పాటు ఈ ప్యాకేజీ ఉంటుంది. ఈ ప్యాకేజీలో వసతి, భోజన సౌకర్యాలు కూడా ఉంటాయి. ఈ ప్రత్యేక రైలులో స్లీపర్ క్లాస్ టికెట్ ధర రూ.11,475, థర్డ్ ఏసీ టికెట్ ధర రూ.18,790, సెకండ్ ఏసీ టికెట్ ధర రూ.24,215 గా నిర్ణయించారు.

# మెట్రో స్టేషన్ అడ్డాగా గలీజ్ పనులు

హైదరాబాద్‌లో మెట్రో రైలు రావటంతో అటు రవాణా సౌకర్యం మరింత మెరుగు పడటమే కాకుండా.. రకరకాల వ్యాపారాలు చేసుకునేవారికి కూడా మెట్రో స్టేషన్లు మంచి అడ్డాలుగా మారాయి. ఫుడ్ స్టాల్స్‌తో పాటు వివిధ రకాల స్ట్రీట్ వెండర్స్ ఉ పాధి పొందుతుండగా.. దుకాణాలు, షాపింగ్ మాల్స్ కూడా మంచిగానే లబ్ధి పొందుతున్నాయి. అందులోనూ.. కూకట్‌పల్లి, కేపీహెచ్బీ మెట్రో స్టేషన్ స్టేషన్ల వద్ద రద్దీ మామూలుగా ఉండదు. దీంతో.. ఆ ఏరియాల్లో రకరకాల వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ఈ క్రమంలోనే.. మెట్రో స్టేషన్ అడ్డాగా చేసుకుని.. చీకటి దందాలు కూడా గట్టిగానే సాగుతున్నాయి. బహిరంగంగానే వ్యభిచార దందా నిర్వహిస్తూ.. న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ దగ్గర చీకటి భాగోతం నడిపిస్తున్న.. వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. గతకొంతకాలంగా.. కూకట్ పల్లి, కేపిహెచ్బీ మెట్రో స్టేషన్ల వద్ద.. వ్యభిచార ముఠాల ఆగడాలు పెరిగిపోతున్నాయి. వచ్చిపోయే వారిని ఆపి బేరాలాడుతూ.. న్యూసెన్స్ క్రియేట్ చేయటమే కాకుండా.. వాళ్లలో వాళ్లే గొడవలు కూడా పడుతున్నారు. ఇందులో మహిళలే కాకుండా ట్రాన్స్ జెండర్లు కూడా ఉంటుండటం గమనార్హం. ఈ వ్యవహారంపై పోలీసులకు పలు ఫిర్యాదులు అందగా.. కూకట్ పల్లి సర్కిల్‌లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మెట్రో స్టేషన్ కింద బహిరంగంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు స్థానిక సమాచారంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఈ తనిఖీల్లో.. కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ కింద పలువురు మహిళలు రోజూ న్యూసెన్స్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మెట్రో స్టేషన్ దగ్గర వ్యభిచారం నిర్వహిస్తున్న 38 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కూకట్‌పల్లి పోలీసులు, ఎస్వోటీ పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో 38 మందిని పట్టుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అందులో నలుగురు ట్రాన్స్ జెండర్స్‌తో పాటు ముఠా నిర్వాహకుడు కూడా ఉన్నట్లు తెలిపారు. అయితే.. సోషల్ మీడియాలో కూకట్ పల్లి గర్ల్స్ పేరుతో ఓ అకౌంట్ క్రియేట్ చేసి.. అందులో యువకులను రెచ్చగొట్టేలా రకరకాల రీల్స్ పోస్ట్ చేస్తూ.. వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే.. కూకట్‌పల్లి గర్ల్స్ పేరుతో రీల్స్ చేస్తున్న వారిని పోలీసులు బైండోవర్ చేశారు. బైండోవర్ అంటే.. చట్ట వ్యతిరేక పనులు చేయమని బాండ్ పేపర్‌పై వారితో లిఖితపూర్వకంగా హామీ తీసుకుని సొంతపూచీకత్తుపై విడుదల చేస్తారు. కాగా.. నలుగురు ట్రాన్స్ జెండర్స్‌తో పాటు ముఠా నిర్వాహకునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ కేబినెట్ భేటీపై సర్వత్రా ఉత్కంఠ

అక్టోబర్ 26వ తేదీన జరగబోయే తెలంగాణ మంత్రివర్గ సమావేశంపై సర్వత్రా ఉ త్కంఠ నెలకొంది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 23న జరగాల్సి ఉండగా.. 26వ తేదీకి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే.. అయితే.. తెలంగాణలో కొత్త ఆర్వోఆర్ చట్టంపై ఈ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ సమావేశం తేదీని మార్చారు. ఈ క్రమంలో ఈనెల 26న సాయంత్రం 4 గంటలకు సీఎం రేవంత్ అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ భేటీలో.. ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. అందులోనూ ప్రభుత్వ ఉద్యోగులు, రైతులకు భారీ శుభవార్తలు చెప్పేందుకు సర్కార్ సిద్ధమైనట్టు సమాచారం. ఈ కేబినెట్ మీటింగ్‌లో అసెంబ్లీ సమావేశాలతో పాటు హైడ్రా ఆర్డినెన్స్‌కు చట్టబద్ధత కల్పించడం, కొత్త రెవెన్యూ చట్టం, మూసీ బాధితుల అంశం, వరదనష్టం, రైతు భరోసా తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు వివరాలను సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక కేబినెట్ ముగిసిన వెంటనే అసెంబ్లీ సమావేశాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో పలు కీలక పథకాల అమలు, కొత్త పథకాలకు కావాల్సిన నిధులపై చర్చించనుంది. మరో వైపు హైడ్రా ఏర్పాటుకు కావాల్సిన నియమాలు, హైకోర్టు ఆదేశాలు, ప్రజలకు తలెత్తే ఇబ్బందుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. దీంతో పాటుగా మూసీ ప్రక్షాళనపై కూడా చర్చలు జరపనుంది మంత్రివర్గం. తాజాగా దక్షిణ కొరియాలో మంత్రులు, అధికారులు బృందం పర్యటిస్తున్నసంగతి తెలిసిందే. ఈ పర్యనటలో వెల్లడైన అంశాలపై కూడా కేబినెట్లో చర్చించే అవకాశాలున్నాయి అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు త్వరలోనే డీఏ పెంపుపై చర్చ జరగనుంది. త్వరలోనే ఉద్యోగులకు డీఏ అందించే దిశగా ప్రభుత్వం ఇప్పటికే అడుగులు వేస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులకు ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న డీఏల్లో రెండింటిని ప్రస్తుతం అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. దీపావళి కానుక గా నవంబరు 1న అందుకోబోయే అక్టోబర్ జీతంతోనే ఈ రెండు డీఏల మొత్తాలను కూడా కలిపి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగ జేఏసీ కీలక కార్యాచరణ ప్రకటించిన నేపథ్యంలో కచ్చితంగా 2 పెండింగ్ డీఏలను ప్రకటించేందుకు సర్కార్ సుముఖంగా ఉందని సమాచారం. దీనిపై కేబినెట్ భేటీలో చర్చించి క్లారిటీ ఇవ్వనుంది. ఒక్కో డీఏకు ఎంత భారం పడుతుందని, రెండింటికి కలిపి అదనంగా ఎంత కేటాయించాల్సి వస్తుందనే లెక్కలను ప్రభుత్వం అంచనా వేస్తున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. 2022 జూలై నుంచి డీఏ (కరువు భత్యం)లు పెండింగ్‌లో పడ్డాయి. ఈ కేబినెట్ భేటీలో కొత్త రెవెన్యూ చట్టానికి ఆమోదముద్ర వేయనున్నారు మరోవైపు.. ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. హైడ్రాకు మరిన్ని అధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్‌లో సవరణలు చేస్తారని తెలిసింది. కొత్త ఆర్వోఆర్ చట్టంలో భాగంగా గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించనున్నారు. గ్రామ రెవెన్యూ అధికారి ఉద్యోగాల్లో వీఆర్వో, వీఆర్ఏలతో సగం పోస్టులు భర్తీ చేయాలని.. మిగతా సగం ఉద్యోగాలు కొత్త వారితో డైరెక్ట్ రిక్రూట్ మెంట్ పద్ధతిలో భర్తీ చేయాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఈ కొత్త పోస్టుల భర్తీకి కేబినెట్ భేటీలో ఆమోదముద్రవేయనున్నారు. హైడ్రా, కొత్త రెవెన్యూ బిల్లులను అసెంబ్లీ, కౌన్సిల్లో ప్రవేశ పెట్టి ఉభయ సభల ఆమోదం పొందాలని ప్రభుత్వం నిర్ణ యించింది. ఈ నేపథ్యంలో ఆ రెండు డ్రాఫ్ట్ బిల్లులపైనా కేబినెట్ భేటీలో చర్చిస్తారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉండటంతో.. సమావేశాల తేదీలపై కూడా నిర్ణయం తీసుకుంటారని సమాచారం. మరోవైపు.. తెలంగాణలో రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం చేపట్టింది. అయితే, రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తంలో ఉన్న రుణాలు ఇంకా మాఫీ కాలేదు. దీంతో వారికి దశల వారీగా మాఫీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది. రైతుబంధు స్థానంలో రైతుభరోసాను ఆమోదించనుంది. దీనికి సంబంధించిన అమలు, పరిమితులపై జిల్లాల వారీగా అభిప్రాయాల సేకరణ చేపట్టనుంది. ప్రస్తుతం వానాకాలం పంట ముగింపు దశకు చేరుతున్న క్రమంలో వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని రేవంత్ ప్రభుత్వంపై ఒత్తిడి వస్తోంది. ఈ మేరకు పంటలు వేసిన వారికే సాయం చేస్తామని ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. దీనిపై మంత్రివర్గం చర్చించి నిర్ణయం తీసుకోనుంది. కేంద్ర ప్రభుత్వ పంటల బీమా పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు పంటలు తీవ్రంగా నష్టపోయాయి. గ్రామాలు పట్టణాలు అనే తేడా లేకుండా వరద ప్రభావిత ప్రజలు ముంపుతో భారీగా నష్టపోయారు. ఇప్పటికే రూ.10 వేల కోట్లకుపైగా నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసింది రాష్ట్ర సర్కార్. ఈ మేరకు కేంద్ర బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని పరిశీలించింది. దీనిపై కేంద్రం ఉదారంగా సాయం చేయాలని మంత్రివర్గం తీర్మానం చేయనుంది. అదేవిధంగా ఇతర రాజకీయ అంశాలు, తాజా పరిణామాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# లేబర్‌కు ధీమా

లేబర్‌కార్డులున్న వారి పిల్లల వివాహ కానుకగా రూ. 30 వేలు, ప్రసవం కింద రూ. 30వేలు అందిస్తారు. కార్మికుడికి ఇద్దరు కుమార్తెలుంటే ఒక్కొక్కరికి రెండు కాన్పుల వరకు వర్తిస్తుంది. సాధారణ మరణంకు రూ. 1.30 లక్షలు, ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ. 6.30 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం వల్ల అంగవైకల్యం కలిగితే దాని ఆధారంగగా పరిహారం అందజేస్తారు. లేబర్ కార్డు పొందాలనుకునే వారు కార్మికులు పనిచేసే ఫొటో, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ ఖాతా బుక్, ఫోన్ నంబరు, కుటుంబ సభ్యులు, చేసే పని వివరాలకు సంబంధించిన ఫారాన్ని నింపి మీసేవలో దరఖాస్తు చేయాలి. ఆధార్‌నమోదు తర్వాత వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. ఇందుకోసం నిర్వాహకుడికి రూ.110 చెల్లించాలి. దరఖాస్తు ఫారాలను జిల్లా కార్మికశాఖ కార్యాలయంలో అందజేస్తే, వాటిని పరిశీలలించి అర్హుడిగా తేలితే కార్డులు జారీ చేస్తారు. ఈ కార్డులు ఐదేళ్ల వరకు పనిచేస్తుంది. నిర్ణీత సమయంలో రెన్యూవల్ చేయించుకోవాలి ఉంటుంది. లేకుంటే సభ్యత్వం కోల్పోవాల్సి వస్తుంది. భవన నిర్మాణ రంగాల్లో పనిచేసే కార్మికులు తప్పని సరిగా లేబర్ కార్డులకకు దరఖాస్తులు చేసుకోవాలి. కార్మికునితో పాటు కుటుంబ సభ్యులకు సైతం ప్రయోజ నం చేకూరుతుంది. కొంత మంది కార్మికులు రెన్యూవల్ పట్ల నిర్లక్ష్యం చూపుతున్నట్టు మా దృష్టికి వచ్చింది, వారు ఖచ్చితంగా నిబంధనల మేరకు పత్రాలు సమర్పించి రెన్యూవల్ చేసుకోవాలి.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఖన్నా

భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. సంజీవ్ ఖన్నా నవంబర్ 11న సీజేఐగా ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ వెల్లడించారు. ప్రస్తుత సీజేఐ డీవై చంద్రచూడ్ పదవీ కాలం నవంబర్ 10న ముగియనుంది. దీంతో జస్టిస్ ఖన్నా పేరును చంద్రచూడ్ సిఫార్సు చేయగా... రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో వచ్చే నెల 11వ తేదీన సుప్రీంకోర్టు 51వ సీజేఐగా జస్టిస్ ఖన్నా బాధ్యతలు స్వీకరించనున్నారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా 2025 మే 13వ తేదీ వరకు సీజేఐగా కొనసాగుతారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా 2019 జనవరి 18న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. తీస్‌హజారీ జిల్లా కోర్టు, హైకోర్టు, ట్రైబ్యునళ్లలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2005లో ఢిల్లీ హైకోర్టులో అదనపు జడ్జిగా నియమితులయ్యారు. 2006లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

# వయసు నిర్ధారణకు ఆధార్ చెల్లుబాటుపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పు

న్యూఢిల్లీ: వయసు నిర్ధారణకు ఆధార్ కార్డు చెల్లుబాటు కాదని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ కీలక తీర్పునిచ్చింది. ఈ మేరకు ఓ రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి పరిహారం చెల్లింపు విషయంలో ఆధార్‌కార్డును బట్టి వయసు నిర్ధారిస్తూ పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు జడ్జిలు సంజయ్ కరోల్, ఉ జ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పునిచ్చింది. పిల్లల సంరక్షణ చట్టం, 2015లోని సెక్షన్ 94 ప్రకారం చనిపోయిన వ్యక్తి పుట్టిన తేదీని స్కూల్ సర్టిఫికెట్ల ఆధారంగా నిర్ణయించాలని స్పష్టం చేసింది. "డిసెంబర్ 20, 2018న ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన మెమోరాండంను రెఫరెన్స్‌గా తీసుకొని 2023లో విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ జారీ చేసిన సర్క్యులర్ 8 ప్రకారం.. ఆధార్ కార్డ్‌ను వ్యక్తి గుర్తింపు కోసం ఉ పయోగించవచ్చు. కానీ పుట్టిన తేదీకి రుజువు కాదు" అని బెంచ్ వివరించింది. స్కూల్ సర్టిఫికెట్ల ఆధారంగా చనిపోయిన వ్యక్తి వయసును నిర్ధారించాలంటూ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (%హీూజు%) ఇచ్చిన తీర్పును న్యాయస్థానం సమర్థించింది. కాగా 2015లో రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చనిపోగా మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్-రోహిత్ తీర్పు ప్రకారం బాధిత కుటుంబానికి రూ.19.35 లక్షల పరిహారం మంజూరైంది. అయితే ఈ కేసు హైకోర్టుకు చేరడంతో ఆధార్ కార్డు ఆధారంగా వయసు 47 ఏళ్లుగా నిర్ధారించిన న్యాయస్థానం నష్టపరిహారాన్ని రూ.9.22 లక్షలకు కుదించింది. దీంతో మృతుడి బంధువులు సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. విచారణ చేపట్టి ఈ తీర్పునిచ్చింది. కాగా ఆధార్ ప్రకారం చనిపోయిన వ్యక్తి వయసు 47 ఏళ్లుగా ఉందని, అయితే స్కూల్ సర్టిఫికేట్ల ఆధారంగా 45 ఏళ్లు అని బంధువులు పేర్కొన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పుతో బాధిత కుటుంబానికి రూ.19.35 లక్షల పరిహారం అందనుంది.

# కసిత్ భారత్ లక్ష్యం కావాలి

ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 2021లో జిల్లాలో 73శాతంగా ఉన్న రక్తహీనతను ఈ ఏడాదికి 21శాతానికి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా రక్తహీనతను నివారించేందుకు ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛభారత్ అనేది కార్యక్రమం కాదని అదొక ఉ ద్యమమన్నారు. జిల్లాలో 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలు ప్రకటించడం సంతోషకరమన్నారు. స్వచ్ఛభారత్‌లో అన్నివర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలోని ప్రజలను దారిద్ర్యరేఖ నుంచి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులను భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో స్వయంసహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్ అభివృద్ధి మహిళా సాధికారితపై ఆధారపడి ఉందన్నారు. మహిళల చేతుల్లో డబ్బులు ఉ న్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందన్నారు. స్వయంశక్తితో ఉపాధి కల్పించుకుని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని, అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తి తీసుకుని అభివృద్ధి చెందుతారన్నారు. జిల్లాలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. వారికి విద్యతో పాటు చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీపై అవగాహన కల్పిస్తే ఇంకా విజ్ఞానవంతులు అయ్యే అవకాశం ఉంటుందన్నారు.సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అన్నారు. ముందుగా కలెక్టరేట్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ బుర్రా వెంకటేశం, జాయింట్ సెక్రటరీ భవానీశంకర్, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్, కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉ త్తమ్‌పద్మావతిరెడ్డి, సూర్యాపేట, హుజూర్‌నగర్, తిరుమలగిరి మునిసిపల్ చైర్‌పర్సన్లు పెరుమాళ్ల అన్నపూర్ణ, అర్చన, అనసూర్య, కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు వెంకన్నయాదవ్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ ను ప్రాథమిక దశమించి నివారించాలి తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రసాద్.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి తీమాణిక్యం. క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశ నుంచి నివారించాలని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ తెలిపారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన పోస్టర్ను కళాశాలలో గురువారం ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ నివారణ కోసం లైన్స్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. లైన్స్ క్లబ్ వారు పలు కళాశాలలో పలు స్కూళ్లలో విలీలలో గాని ఇలాంటి క్యాన్సర్ అవగాహన సదస్సులు పెడుతున్నారని జిల్లా చైర్మన్ రాములు గౌడ్ తెలిపారు. ఇలాంటి అప్పుడు క్లబ్ ఆధ్వర్యంలో ఏ ఊర్లో పెట్టిన ఏ కాలేజీలో పెట్టిన అందరూ పరిష్కరించుకోవలసిన అవసరం ఉందని ఆయన తెలిపారు. క్యాన్సర్ అంటే పెద్ద ప్రాణాంతకమైన వ్యాధి కాదని క్యాన్సర్ రోగులకు చికిత్సతో నయం చేసుకోవచ్చని వారు తెలిపారు. తార డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన పోస్టర్ను కళాశాలను గురువారం ఆవిష్కరించినందుకు అభినందనలు తెలిపారు.

## వైష్ణవి నీ అభినందించిన

**– శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు**




కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 131 డివిజన్ పరిధి పద్మనగర్ ఫేస్ 2 లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోకో లో శిక్షణ తీసుకున్న వి వైష్ణవి తమిళనాడులోని కోయంబత్తూర్ లో జరిగిన ఖేలో ఇండియా సౌత్ జోన్ సబ్ జూనియర్ నేషనల్ పోటీలలో హైదరాబాద్ కోకో టీం మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది ఇందులో భాగంగా హైదరాబాద్ కోకో టీంలో ఆడిన వైష్ణవి కి స్కూల్ చైర్మన్ నల్లపాటి రాజేశ్వరి, నల్లపాటి వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపాల్ కోమలాదేవి కలిసి వైష్ణవి తల్లిదండ్రులను పిలిపించి అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోయంబత్తూర్ లో జరిగిన ఖేలో ఇండియా సౌత్ జోన్ సబ్ జూనియర్ లో హైదరాబాద్ తరపున ఆడి విజయం సాధించినందుకు మాకు ఎంతో గర్వకారంగా ఉందని చదువుతోపాటు క్రీడారంగంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతున్నారని వారికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, అదేవిధంగా పిల్లలకు శిక్షణ ఇస్తున్న శ్రీకాంత్ ను కూడ అభినందిస్తున్నామని తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించవలసిన బాధ్యత యువతదే




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల యునైటెడ్ నేషన్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక శాస్త్ర విభాగాలు ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో భారత్ సంచార్ నిగం లిమిటెడ్ సంగారెడ్డి వారి సహకారంతో విజిలెన్స్ మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాణి కుమార్ గారు న్యాయపరమైన అంశాలపై, దూప్ సింగ్ గారు సైబర్ నేరాలు మరియు విజిలెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు ప్రధానంగా యువత సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, ఫోన్ కు వచ్చే అపరిచితమైన లింకులను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించే రాదని ఎవరైనా సైబర్ నేరస్తుల బారిన పడితే తక్షణమే పోలీస్ శాఖను సంప్రదించాలని తెలిపినారు. సాంకేతిక పరిజ్ఞానం బాగా అభివృద్ధి చెందిన నేటి కాలంలో సైబర్ నేరాలు సాధారణమైనవిగా మారినాయని యువత సైబర్ నేరాలపై ప్రజలలో అవగాహన కల్పించి ఆ నేరాల పారిన పడకుండా చూడాలని తెలిపినారు. యువత న్యాయపరమైన అంశాలపై కనీస అవగాహనను పెంచుకోవలసిన అవసరం ఉందని, అప్పుడే సైబర్ నేరాలకు సంబంధించి సరియైన అవగాహనను మనం పెంపొందించుకోవడానికి, దాని ద్వారా ఇతరులను చైతన్యపరచడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అధికారి బాల్రాజ్, బిఎస్ఎన్ఎల్ లోని విజిలెన్స్ విభాగమాధికారి ఉమామహేశ్వరి, న్యాయపరమైన అంశాలపై పాణీకుమార్, బిఎస్ఎన్ఎల్ ఎస్డిఈ దూప్ సింగ్, సామాజిక శాస్త్ర విభాగాధిపతులు డాక్టర్ జోష్న డాక్టర్ అనురాధ డాక్టర్ వాణి డాక్టర్ మల్లిక ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా అత్నూరు మండలం దౌల్తాబాద్ గ్రామంలో మంత్రుల ప్రారంభోత్సవాలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి జిల్లా అత్నూరు మండలం దౌల్తాబాద్ గ్రామంలో ప్రభుత్వ నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దావోదర రాజనర్సింహ, అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండ సురేఖ సంగారెడ్డి జిల్లాలోని హత్నూర మండలం దౌల్తాబాద్ లో 1 కోటి 56 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) నో స్థానిక శాసనసభ్యులు సునితా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి వల్లూరు క్రాంతి గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి మాజీ శాసనసభలు మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. విద్యార్థులకు ఉపకార వేతనాలు రియంబర్స్మెంట్ చెల్లించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని తార ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా యాదగిరి మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఉపకార వేతనాలు విడుదల చేయలేకపోవడం అన్యాయమని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి విద్యార్థులకు ఉపకార వేతనం చెల్లించకపోతే విద్యార్థులు ఎలా బతకాలి ఎలా కాలేజీకి రావాలి ఎలా చదువుకోవాలి అని ఆయన ప్రశ్నించారు. అసలు ఈ గవర్నమెంట్లు పుట్టింది ఎందుకంటే పేదవారిని దోపిడీ చేయడానికి అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేష్ గాడు ప్రశ్నగా లేనిపోని వాటికి నిధులు ఎక్కువగా కేటాయిస్తారు

ఆ భవనాలు స్థితుల వ్యవస్థలో అలాగే ఉంటాయి కానీ చదువుకునే విద్యార్థులకు మాత్రం వేతనాలు ఇవ్వలేని పరిస్థితి అని చెప్పుకోస్తుంటారు వీళ్ళ ఉపన్యాసాలు వినడానికి విద్యార్థులు సంతోషపడతారు మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఆగిపోయినటువంటి నిధులను మంజూరు చేయాలని వేతనాలు విడుదల చేయకపోవడం అన్యాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గారెడ్డి, అభిషేక్ కుమార్, సాయికుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం చుట్టూ గోడ కడితే గుణపాఠం చెబుతాం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. హైదరాబాదులోని ట్యాంక్బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం చుట్టూ గూడ కడితే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తెలిపారు. సంగారెడ్డి లోని అంబేద్కర్ సంఘం భవనంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం వద్ద యధావిధిగా ఉంచాలని కోరారు. రేవంత్ రెడ్డికి మతిపోయినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆయన నోటికి వచ్చిన మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గోడలు కట్టడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు అంబేద్కర్ లేనిది ఆయన లేడు నేను లేను ప్రజలందరూ కూడా అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం ప్రకారం ఇండియాలో అవలంబిస్తున్నటి వంటి మార్గదర్శకాలను ఆయన రాసినటువంటి మేధాసంపత్తి అయిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవడం మన కర్తవ్యం అని ఆయన తెలిపారు. అలాంటి మహనీయుల విగ్రహాలను కూలగొట్టడం గోడలు కట్టడం అంటే మంచి పద్ధతి కాదని ఆయన తెలిపారు. ఇదివరకే హైడ్రా పేరుతో హైదరాబాదును మొత్తం అల్లకల్లోలం చేసి అంబేద్కర్ దగ్గరకు వచ్చి గోడలు కడతామంటే కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో విజయరావు మోహన్ రావు యాదగిరి పాల్గొన్నారు.



## చర్లపల్లి జైలు నూతన సుపర్నెంట్ కూ కౌన్సిలర్ పంగా హరిబాబు స్వాగత శుభాకాంక్షలు...



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ చర్లపల్లి జైల్ సూపరి%శీ%టెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన జి రామ్ చందర్ ను మర్యాదపూర్వకంగా కలిసినా నాగారం మున్సిపల్ కౌన్సిలర్ పంగ హరిబాబు, కాంగ్రెస్ నాగారం మున్సిపాలిటీ %ఓ౩% సెల్ అధ్యక్షులు పంగా సంతోష్ ,నాయకులు పంగా శ్రీహరి మరియు నాయకులు కలిసి శాలువా తో, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పట్టబద్రు లు ఎమ్మెల్సీగా గెలిపించండి నరేందర్ రెడ్డి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ నియోజకవర్గం పట్టణ ఎమ్మెల్సీ స్థానానికి తనను గెలిపించాలని అభ్యర్థి నరేందర్ రెడ్డి కోరారు. సంగారెడ్డిలో గురువారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తాను గెలిస్తే అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు నవంబర్ ఆరవ తేదీ వరకు అర్హులైన వారు ఎమ్మెల్సీ ఓటర్గా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఓటర్లు 10 లక్షలు ఉన్నారని గతంలో చూసినట్లయితే 15000 వరకు ఉండేదని 15 వేల ఎన్రోల్మెంట్ కరీంనగర్ లోని మెజార్టీతో గెలవాలని నాకు నెట్వర్క్ సమాచారం రెండు లక్షల మంది విద్యార్థులు వివిధ రంగాల్లో సెటిల్మెంట్ అయి ఉన్నారు. పూర్వ తల్లిదండ్రుల విద్యార్థులు కూడా ఆయనకు గెలుపు కోసం కృషి చేస్తున్నారు. అలాగే 500 మంది ఎంప్లాయిస్ కూడా నెట్వర్క్ లో శనివారం గంటలో పాల్గొంటారు అని పాల్గొంటున్నటువంటి నేను భారీ మెజార్టీలో గెలిచే దిశగా ఉన్నానని తెలుపుచున్నాను అని ఆయన తెలిపారు. ఉద్యోగులు గాని ఉద్యోగం లేనివారు గానీ నిరుద్యోగులు గాని ఎన్రోల్మెంట్ అందరూ కూడా కార్యచరణ ప్రకటించి ఉన్నారు. మేము కూడా చేసినట్లయితే సమ్మె దిశగా వెళ్తామని వారు ముందుగా వెళ్లారు కాబట్టి వారి యొక్క రెండు రోజుల క్రితం ముందుకు వెళ్లారు ఐదు డిఏలు ఇవ్వాలని ఎన్జీవో వెళ్లడంతో గవర్నమెంట్ జీర్ణించుకోలేకపోతుందని అలాగే పాఠశాలల విద్యార్థులకు పరుగులు చేస్తున్నారు కాబట్టి వాళ్లకి పవర్ ఫుల్ లేకుండా చేస్తామని కమర్షియల్ నుంచి చేస్తామని తెలిపారు. మరియు డిగ్రీ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు గత మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రేమ ఇబ్బందులు తున్నారు మీలాంటి అప్పుడు మూడు రోజులు విద్యార్థులు అందరూ షట్ డౌన్ చేశారు. అయినా కూడా అలాంటప్పుడు కళాశాల నడపడం అనేది ప్రభుత్వం తప్పకుండా ఫీజు బకాయిలు చెల్లించినట్లయితే ఈ యాజమాన్యాల కు కలిసి వస్తుంది ఉంటుందని ఆయన తెలిపారు. ఆరోగ్యశ్రీ కూడా పెండింగ్లో ఉన్న ఈ వాటిని కూడా పరిష్కరించేందుకు చూసుకోవాలని కోరుచున్నాము గెలిచిన తర్వాత తప్పకుండా ఎల్లవేళలా అందరికీ రాజకీయ రంగాల్లో తీసుకెళ్తానని సైకారం ఫస్ట్ టైం పట్టరాల నాలుగు జిల్లాల నుంచి పోటీ చేయడం జరిగినది. కాబట్టి అన్ని జిల్లాల కంటే భారీగా మెదక్ ఆదిలాబాద్ నిజాంబాద్ సంగారెడ్డి పట్టణ బద్రుల పెద్ద ఎత్తుగా ఉండాలని ఆయన కోరారు.




## సంగారెడ్డి మున్సిపల్ కార్మికులకు 26,000 వేతనం ఇవ్వాలని డిమాండ్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.. సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని సిడిఎంఏ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. నేటి కంప్యూటర్ యుగంలో కనీస వేతనం ఇయ్యలేని స్థితిలో ఉన్నటువంటి మున్సిపల్ అధికారులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన డిమాండ్ చేశారు. చలో హైదరాబాద్ అనగానే అందరూ రెడీ అయి వచ్చేయాలని ఆయన కార్మికులందరికీ తెలిపారు.



# మేడాలమ్మ తల్లిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద

**– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,**



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: గుమ్మడిదల మండలం నల్లవల్లి అటవీ ప్రాంతంలోని మేడాలమ్మ తల్లిని దర్శించుకొని మొక్కు చెల్లించుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ కోరిన కోరికలు తీర్చే నల్లవల్లి మేడాలమ్మ దేవాలయం ఎంతో మహిమగల క్షేత్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంజీవరెడ్డి, మల్లేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, రాంబాబు, నల్తూరు యాదగిరి, భక్తులు పాల్గొన్నారు.

# పార్టీలో నూతన ఉత్సాహంతో పనిచేయండి:మంత్రి హరీష్ రావు

- అవకాశవాదులు మాత్రమే పార్టీ మారారు
- నికార్సైన కార్యకర్త ఇప్పటికి ఎప్పటికీ బిఆర్ఎస్ లోనే కొనసాగుతారు
- సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు
- నియోజకవర్గ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నూతన కమిటీ కలయిక





గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: పార్టీలో నూతన ఉత్సాహంతో పనిచేయాలని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, బాల్రెడ్డి, వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో గుమ్మడిదల మండలం బీఆర్ఎస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నూతనంగా ఎన్నుకోబడ్డ మండల నాయకులు గురువారం సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఒక ఉద్యమ పార్టీ అని అన్నారు. అలాంటి పార్టీ గత 20 సంవత్సరాలుగా ఎన్నో కష్టాలను చూసిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రజలు రైతులు పారిశ్రామికవేతలు ఇలా చెప్పుకుంటూ పోతే.. అన్ని రకాల వ్యవస్థలు సమర్ధవంతంగా ముందుకు సాగాయని అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ.. 10 నెలలు గడుస్తున్న నేటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక పోయిందని విమర్శించారు. సొంత ప్రయోజనాల కోసం ఇతర పార్టీలోకి వెళ్లే నాయకుల కారణంగా పార్టీకి నష్టమేమీ లేదనారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా నికార్సైన బిఆర్ఎస్ కార్యకర్తలు ఎల్లప్పుడూ కేసిఆర్ అడుగుజాడల్లోని కొనసాగుతారని ధీమా వ్యక్తం చేశారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ.. నూతన ఉత్సాహంతో పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మల్లేష్ గౌడ్, నరహరి, నక్క వెంకటేష్ గౌడ్, సంతోష్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణు, తుపాకుల రాజు, మురళి, రుక్మారెడ్డి, దోమడుగు శంకర్, వెంకటేష్, శ్రీనివాస్, పద్మా రెడ్డి, సత్యనారాయణ, ఆంజనేయులు యాదవ్ ,యాదగిరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# తూప్రాన్ పట్టణంలో ఆదాయమే లక్ష్యంగా ప్రైవేట్ ఆస్పత్రులు.

**– వైద్య సేవల పేరుతో నిలువు దోపిడి...**




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : సేవ లేదు అంతా కమర్షియల్ వైద్యం పేరుతొ వృత్తి చేపడుతున్న కొందరు డాక్టర్ లు సేవను మర్చిపోయి పూర్తిగా కమర్షియల్ గా మారిపోయారు.తూప్రాన్ పట్టణంలోని ప్రవేటు హాస్పిటల్ లు నిరుపేదలకు,అత్యవసర సమయాల్లో మానవతా దృక్పధం తో పని చేయాల్సింది పోయి ఇష్టానుసారంగా వందల రూపాయలు పీజులు వసూలు చేస్తూ జ్వరం వచ్చిందని వస్తే చాలు అనవసరమైన పరీక్షల పేరుతొ వారిని నిలువు దోపిడీ చేస్తున్నారు.పేదలు ఆరోగ్య బాగు కోసం హాస్పిటల్ కు వస్తే వైద్యులు పేదలను నిలువు దోపిడీ చేస్తున్నారు.ఇటీవల పట్టణానికి చెందిన బాబు కు అత్యవసర చికిత్స అవసరం అయి పిల్లల హాస్పిటల్ వైద్యుడి కి ముందస్తు ఫోన్ చేసి సమాచారం అందించి వైద్యం కోసం వెళ్లగా కాసుల వేటలో ఉన్న వైద్యుడు ఎమర్జెన్సీ ని పట్టించుకోకుండా సీరియల్ పేరుతొ నిర్లక్ష్యం వహించడం తో బాబు కుటుంబ సభ్యులు చాలా ఆందోళన తో ఇబ్బందులు పడ్డారు.ఎలాంటి నష్టం జరగలేదు కాని ఒకవేల జరగరానిది జరిగితే బాబు ప్రాణాలకే ముప్పు ఏర్పడేదని బాధితులు వాపోయారు.వైద్యులు దేవుడి తో సమానం అంటారు.కాని ఇలాంటి సంఘటన లు దేవుడు కాదు దయ్యం అనుకునేలా విలువలు మర్చిపోయి వైద్యం అందించడం వృత్తికే మోసం చేస్తున్నారు.ఇలా అనేక హాస్పటల్ లలో రోజు జరుగుతున్నా వైద్యులలో చలనం రాకపోవడం వైద్యులా రాక్షసులా అనే అనుమానం కలగక మానదు.ఎంత కాసుల కక్కుర్తి ఉన్నా మానవత్వం గల మనిషి జన్మ లో మనం కూడ ఉన్నామనే ద్యాస తో వైద్యులు ప్రజలకు వైద్యం అందించాల్సిన అవసరం ఎంతయినా ఉంది.

## నాగారం కాంగ్రెస్ అద్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి నీ ఆహ్వానించినా రాజ్ సుఖ్ కాలనీ వాసులు.





కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లోని రాజ్ సుక్ కాలనీ లో నల్లా పోచమ్మ హరిహర క్షేత్రం నందు శ్రీ గణపతి, సుబ్రమణ్య, అర్ధ నరీశ్వర సహిత లింగేశ్వర స్వామి ప్రతిష్ఠాపన మహోత్సవం నికి నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి నీ ఆలయా మరియు కాలనీ కమిటీ మెంబెర్స్,సభ్యులు అహ్వానా పత్రికను అందించి ఆహ్వానించారు.

# నేటి నుంచి రాష్ట్రంలో పశుగణన



శుక్రవారం నుంచి ఏపీలో పశుగణన కార్యక్రమం ప్రారంభం కానుంది. 21వ అఖిల భారత పశుగణనలో భాగంగా నేటి నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు రాష్ట్రంలోని 1.50 కోట్ల కుటుంబాలకు చెందిన పశువుల వివరాలను సేకరించనున్నారు. అలాగే వ్యవసాయ పరికరాల వివరాలనూ నమోదు చేయనున్నారు. పశుసంవర్ధక రంగాన్ని మెరుగుపరచడానికి అవసరమయ్యే నిధులు, పథకాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పశుసంవర్ధక శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ తెలిపారు.

# విద్యార్థులు ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రుల ఆశయాలను, నమ్మకాన్ని నెరవేర్చాలి

- జీవితంలో విజయానికి విద్య కీలకం
- పేదరికం మరియు నేరాలను తగ్గించడానికి ఇది ఉత్తమ మార్గం
- పోలీస్ విది విధానాల, పోలీస్ స్టేషన్ పనితిరు,మరియు ఆయుధాలు, బాంబు స్క్వాడ్ పరికరాల పై ఓపెన్ హౌస్.
- జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.





వాస్తవ తెలంగాణ దినపత్రిక ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ మెదక్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలో భాగంగా మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా నిర్వహించారు. మెదక్ టౌన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మరియు కళాశాలల విద్యార్థులు దాదాపు 300 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో అర్మడ్ ఫోర్స్ నుండి వచ్చిన అధికారులు సిబ్బంది స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9%ఎ% పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్స్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. వారు అడిగిన వివరాలను వివరించారు.

# జిల్లా సమాజ సేవలో జర్నలిస్ట్ జానకిరామ్ కి డాక్టరేట్.. తూప్రాన్ గడ్డకే గర్వ కారణం...





తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : స్వర్గీయ రతన్ టాటా గ్రూపు సంస్థల చైర్మన్ తనకు వచ్చిన లాభంలో 60 శాతం డబ్బులను సేవా కార్యక్రమాలకు వినియోగించేవారని తూప్రాన్ ప్రెస్ క్లబ్ కు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ జానకిరామ్ తనకు ఉన్న దాంట్లో నుండి సేవ చేసి నేడు డాక్టరేట్ పట్టా పొందడం అరుదైన గౌరవం లభించింది అని తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రా రెడ్డి అన్నారు. గురువారం ఉదయం సీనియర్ జర్నలిస్ట్ మన కర్తవ్యం ఎడిటర్ జానకిరామ్ గౌరవ డాక్టరేట్ పట్టా పొంది నేడు సన్మానం పొందడం సర్వ మత ప్రార్థనలతో ఆయనను బ్రాహ్మనోత్తములు, క్రైస్తవ మత ప్రార్థనలతో, ముస్లిం మౌలానా లు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రతన్ టాటా లాంటి వారు తన సంపాదన నుండి పేదలకు దానం చేసి మహోన్నతులుగా ఎదిగారని గుర్తుచేశారు. తూప్రాన్ ముద్దు బిడ్డ సీనియర్ పాత్రికేయులు తన కున్న కొద్ది పాటి సంపాదన తో సమాజ సేవ చేసి అమెరికా కాలిఫోర్నియా బార్కెలి తియోలాజికల్ రిసెర్చ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రదీప్ ఫెడ్రీడ్ తో డాక్టరేట్ పట్టా పొందారు అని అన్నారు. ఈ డాక్టరేట్ అంటే సుధులు మందులు ఇచ్చే వారు కాదని సమాజం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన దానికి గుర్తింపుగా అధికారికంగా అందించ బడిన పట్టా అని జానకిరామ్ ను కొనియాడారు. సేవ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఉండాలని సేవ సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు ఎస్ ఐ శివానందం మాట్లాడుతూ తన జీవితంలో ఇలాంటి గౌరవం పొందిన వారిని చూడలేదని ఇది అరుదైన మరువలేని గౌరవం అని జానకిరామ్ చేసిన సేవలకు మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు.

ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ ఏ వెంకటస్వామి మాట్లాడుతూ డాక్టరేట్ అనేదు ప్రపంచస్థాయిలో మనం చేసిన సేవలకు గుర్తుగా చిరస్థాయిగా నిలిచిపోయే ఒక అపురూప ఘట్టం అని అన్నారు. ఇంత అరుదైన గౌరవ డాక్టరేట్ పట్టా పొంది నేడు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి తరించాలని తెలిపారు. వేద పండితులు సలాక రాజేశ్వర శర్మ మాట్లాడుతూ డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ సరస్వతి దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వదించారు. చిల్డ్రన్స్ హై స్కూల్ వైస్ ప్రిన్సిపల్ మొజెస్ న్యూటన్ పిట్టా, రాజ్ కుమార్ ఫాస్టర్ లు బైబిల్ వాక్యం చదివి ఆశీర్వచన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్ద మౌల్వి అమెర్, షరీఫ్ లు ఖురాన్ చదివి దువా ఇస్తూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, కంతాయపాలెం వేణు గోపాల్, భాస్కర్ గౌడ్,ఆంజనేయులు గౌడ్, లయన్ డాక్టర్ ప్రదీప్ సిహ్మా, లు మాట్లాడుతూ జానకిరామ్ చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆర్డీవో జానకిరామ్ ఎస్ఐ చేతులమీదుగా విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు బిస్కెట్లను బీద మహిళలకు చీరలు మందులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు పల్లెర్ల బాలేష్ గుప్త, బొడ్డు విజయ భాస్కర్, వంగ భాస్కర్ రెడ్డి, పుట్ట వెంకటేష్, బుడ్డ భాగ్య రాజ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్ అప్సర్, పుల రాం మోహన్, ప్రెస్ క్లబ్ నాయకులు పెద్ది గారి నాగేష్ ఇందురి రవీందర్, శివ శంకర్ గౌడ్, పూర్ణరాజు గౌడ్, చిరంజీవి,సందీప్, రాజశేఖర్, దంతెపల్లి నవీన్, చందు గౌడ్,నాగరాజు,రామస్వామి, స్వామి, హరిప్రసాద్, శ్రీనివాస్, అఖిల్, గౌస్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అమరుల త్యాగాలు స్ఫూర్తివంతం

**– కోరుట్ల పోలీసు స్టేషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం**









కోరుట్ల , అక్టోబర్ 24 పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున కేరళ హై స్కూల్ విద్యార్థులకు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అను అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు కోరుట్ల ఎస్ఐ ఎస్ శ్రీ కాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోరుట్ల పోలీసు స్టేషన్ లో కేరళ హై స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నిర్వహించే విధులు, వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన ఎస్ఐ ఎస్ శ్రీ కాంత్ అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ భౌగోళిక మ్యాప్, వైర్లెస్ సెట్, కేసు డైరీలు తదితర వంటి వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థుల నడవడిక విద్యార్థి దశలో విద్యార్థులు ఏ విధంగా ఉండాలి, చెడు వైపు వెళ్లకుండా బాగా చదువుకొని మంచి మార్గంలో వెళ్లడం వల్ల ఎటువంటి ఫలితాలు ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు. వారం రోజులు పాటు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా జరుగుతున్నాయి అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్ఐ ఎస్ శ్రీశాంత్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



కామారెడ్డి, అక్టోబర్ 24:-( కామారెడ్డి సెగ్మెంట్ దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సన్నపల్లి బస్టాండ్లో గుర్తుతెలియని వృద్దునిశవం గుర్తించినట్లు ఎస్ఐ.రాజు తెలిపారు. గురువారం ఎస్ఐ. మాట్లాడుతూ.. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, ఎవరైనా గుర్తుపడితే కామారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ మొబైల్ 8712686148 నంబర్ కు కాల్ చేయాలని కోరారు.

# కోదాడ లోయాదవ సదర్ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ..

కోదాడ అక్టోబర్ 24 కోదాడ- హుజూర్నగర్ సదర ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కోదాడలో నవంబర్ 3న జరిగే యాదవుల సదర్ సమ్మేళనం కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరుతూ కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ గారి చేతుల మీదగా యాదవుల సదర్ సమ్మేళన పోస్టర్ ను ఆవిష్కరించారు... వచ్చేనెల మూడవ తారీఖున జరిగే సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



# పలు హొటల్స్ లో మున్సిపల్ అధికారులు తనిఖీలు.





కోరుట్ల, అక్టోబర్ 24 జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ బీ తిరుపతి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు హొటల్స్ లలో అధికారులు తనిఖీలు చేశారు. టిఫిన్ సెంటర్ లలో బిర్యానీ హొటల్లు స్వీట్ హౌస్ అండ్ బేకరీ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారందరూ వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని వాళ్లు వినియోగించు నూనె, పాత్రలు పరిశుభ్రరంగా లేనందున వాటిని పరిశీలించి జరిమానాలు విధించారనీ మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అందరికీ బట్ట సంచుల వాడాలని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని టిఫిన్ సెంటర్ బిర్యాని సెంటర్ స్వీట్ హౌస్ అండ్ బేకరీ లు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, జగదీశ్వర్ ,జవాన్లు చిట్యాల రమేష్ ,చిట్యాల రాజ్ కుమార్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సాదాసీదాగా ఉపాధిహామీ ప్రజావేదిక" కానరాని కూలీలు !

**– మూడు మైకులు లేకుండా తూతూ మంత్రంగా విచారణ !**




వేంసూరు,అక్టోబర్,24, –ఖమ్మం జిల్లా వేంసూరు మండల కార్యాలయాల సముదాయ%శీ% వెనుక బహిరంగ ప్రదేశంలో నిర్వహించిన ఉపాధిహామీ పథకం 15 వ విడత సామాజిక తనిఖీ,ప్రజావేదిక కూలీలు లేకుండా సాదాసీదాగా జరిగింది.ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.ప్రజావేదిక వద్ద జిల్లా అధికారి మాట్లాడటానికి,తనిఖీ బృందం మాట్లాడటానికి,బాధ్యులైన ఉపాదిహామీ సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమాధానం తెలపడానికి వేరు వేరు మైకులు ఏర్పాటు చేయాల్సి ఉండగా సక్రమంగా వినిపించని సౌండ్ బాక్స్ ,కేవలం ఒక్కటే మైకు ఏర్పాటు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం అయింది.కార్యక్రమ నిర్వహణలో డొల్లతనం కొట్టొచ్చినట్లు అగుపించింది. మస్టర్ షీట్ లలో కూలీల సంతకాలు లేకుండా కూలీల వేతనాలు మంజూరు చేశారని,కూలీలు పనులు చేయకుండానే హాజరు వేసి పేమెంట్ చేశారని కొన్ని గ్రామాలలో నిర్ధారణ అయిందని,చేసిన పనుల వివరాలు తెలిపే బ్లాక్ బోర్డు లు రాయకుండానే బిల్లులు మంజూరు చేశారని,ఏడు నెలల పాటు మొక్కల సంరక్షణలో పని చేసిన కూలీలకు పేమెంట్ చేయలేదని తనిఖీ బృందం ఏకరువు పెట్టారు.ఈ కార్యక్రమంలో:–గ్రామీణాభివృద్ధి సహాయ అధికారి శిరీష,ఏపిఓ కోటేశ్వరరావు,తాత్కాలిక ఎంపీడీఓ నాగేశ్వరరావు,ఈ.సి.శంకర్,ఏ పిడి వెంకటపతిరాజు పాల్గొన్నారు.

# కంకర క్రషర్ యజమానులపై పోలీసులకు ఫిర్యాదు.



మిడ్జిల్. అక్టోబర్ 24. మండలంలోని బైరంపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న క్రషర్ కంకర మిషన్ యజమానులపై బైరంపల్లి గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రషర్ మిషన్లకు నడిచే భారీ బరువున్న కంకర లోడ్లతో టిప్పర్ల ద్వారా కంకరను రవాణా చేయడంతో గ్రామంలో రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయని కంకర క్రషర్ యజమానులు అసర్కాన్. సంజీవరెడ్డి. లపై గురువారం గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భారీ లోడ్లతో టిప్పర్ నడపడం వల్ల రోడ్లు అద్వానంగా గుంతలు గా మారడంతోపాటు దుమ్ము. ధూళి. ఇండ్లలో వచ్చి వంట చేసేటప్పుడు గాని ఇండ్లలో అన్నం. తినేటప్పుడు దుమ్ముచేరి. గ్రామస్తులు అనేక రోగాల పాలు అవుతున్నారని సూచించారు. వెంటనే చర్యలు తీసుకొని గ్రామంలో నుండి టిప్పర్లు రాకుండా అరికట్టవలసిందిగా స్థానిక ఎస్సై శివనాగేశ్వర నాయుడు. ను గ్రామస్తులు కోరారు.

# విద్యార్థులు పోలీసు శాఖపై అవగాహన కలిగి ఉండాలి






ముధోల్:24అక్టోబం విద్యార్థులు పోలీసు శాఖపై అవగాహన కలిగి ఉండాలని ముధోల్ సిఐ మల్లేష్ అన్నారు.గురువారం మం డల కేంద్రమైన ముధోల్ పోలీస్ సర్కి ల్ కార్యాలయంలో పోలీసు అమరవీ రుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సంద ర్భంగా ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల, రవీంద్ర ఉన్నత పాఠశాల,శ్రీ అక్షర పాఠశాల, ప్ర భుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి, విధి ని ర్వహణలో పోలీసులు చేస్తున్న సేవ లపై విద్యార్థులకు సీఐ తెలియజేశా రు. పోలీసులు వినియోగించే ఆయు ధాలు, నేరం జరిగిన స మయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ రిజిస్టర్ ఏలా నమోదు చేయాలని విద్యార్థుల కు క్లుప్తంగా తెలియజేశా రు.అనంతరం సిఐ మాట్లాడుతూ సమా జం శాంతి యుతంగా కొనసాగాలంటే పోలీస్ తన విధి నిర్వహణలో అంకితభావం తో పనిచేయాలని అన్నారు. విద్యార్థు లకు డయల్ 100, సైబర్ మోసాలు,డ్ర గ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి కిరణ్ ఏఎస్సైలు లస్మారెడ్డి,సాయబ్ రావు , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,పెడమర్తి ఇంద్ర బాబుకు ఘన సన్మానం

**– డిఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ జిల్లా పంచాయతీ సెక్రటరీ ఫోరమ్ అధ్యక్షులుకు సన్మానం**



హుజూర్‌నగర్ అక్టోబర్ 24 తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అనుబంధం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పిడమార్తి ఇంద్రబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ టోన్ హాల్ నందు డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన మిత్ర బృందంతో ఇంద్ర బాబు కు శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందని,ఇంద్ర బాబు మంచి మనసు, మృదు స్వబావి, తోటి వారు ఆపదలో ఉంటే ఆదుకునే వ్యక్తి, సేవ గుణం కలవాడు ఇటువంటి మంచి మనసున్న మా ఇంద్ర బాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బుల్లెద్దు అరుణ్, పాశం నరసింహారావు, ఇట్టి మల్ల వినోద్, కామల్ల రాజా,నూక తొట్టి ప్రమోద్, తాళ్ల ప్రసాద్ ,లచ్చి మల్ల హరీష్, ఉండేటి కిషోర్, కోల్లపూడి ఇస్సాక్ , చుట్ట గొల్ల నాగేందర్,శ్రీధర్, శ్రీనివాస్,విజయ్ సారధి , తదితరులు పాల్గొనడం జరిగింది

# స్కూల్ బస్సు ఢీకొని చనిపోయిన విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి



పెద్ద శంకరంపేట:–అక్టోబర్ 24( పెద్ద శంకరంపేట్ మండలం లక్ష్మాపూర్ గ్రామంలో బోయిని సరిత – చందు గార్ల కూతురు అశ్విని బుధ వారం స్కూల్ బస్సు డీకొని చనిపోయినందున గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి విచ్చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి జరిగిన నష్టాన్ని, అమ్మాయి లోటును ఎవరు తీర్చలేనిదని, యాక్సిడెంట్ జరిగిన తీరుని అడిగి తెలుసుకుని, బస్సు డ్రైవర్ ను అరెస్టు చేసి స్కూలు యాజమాన్యం వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని.... భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, రామోజీ పల్లి ఎంపీటీసీ యాకుబ్, లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ రమేష్, పల్లె రవి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్లలకు మరమ్మతు చేయాలి



కోరుట్ల, అక్టోబర్ 24 వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చెసి గుంతలను పూడ్చి నిర్మాణం లో వున్న బ్రిడ్జిలను త్వరగా పూర్తి చేయాలని కోరుట్ల నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి మానుక ప్రవిణ్ టిడిపి నాయకులు కోరుట్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కు వినాతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెడిపోయిన రోడ్లు, బాగుచేసి కల్లుర్ వాగు బ్రిడ్జ్ నూతనంగా నిర్మాణాం వెంటనే చేపట్టాలని, అర్హత ఉన్న రైతులందరికీ రూణ మాఫీ చేసి, పంట చేతికి వస్తున్న ప్రతి ఒక్క గ్రామంలో వరీ కొనుగోలు కేంద్రం ఎర్పాటు చేసి అన్ని విధాలుగా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంగెం యకిన్ పూర్ బ్రిడ్జిను పనులు మొదలుపెట్టీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్న 6 వారంటి హమిలను ప్రతి పేదవాడికే అదేలా ఎర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల టీడీపీ ఇన్చార్జి మానుక ప్రవిణ్, బాలే మారుతి, మోహన్ బాదల,కే మహదేవ్,గుంటక మహేష్,నాదీం, రాజా గణేష్, మనోజ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ కు బ్యాంక్ ఆఫ్ బరోడా భారీ విరాళం



హైదరాబాద్, అక్టోబర్ 24:–( ప్రముఖ బ్యాంకింగ్ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా వరద బాధితుల సహాయార్థం ముందుకొచ్చింది. గురువారం బీవోబీ మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎన్ సుధాకర్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోటి రూపాయల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేశారు. దీంతో సీఎం రేవంత్ వారిని అభినందించారు. వరద బాధితుల కోసం ఇప్పటికే సినీ, రాజకీయ, పారిశ్రామిక రంగాల ప్రముఖులు భారీ విరాళాలు ఇచ్చిన విషయం తెలిసిందే.

# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే కిశోర్ కు లేదు: దొంగరి గోవర్ధన్



తుంగతుర్తి అక్టోబర్ 24 మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే కిశోర్ కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవర్ధన్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనియెడల నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగడుపుల అనుఖ్ ,కలకోట్ల మల్లేష్, కటకం వెంకటేశ్వర్లు,బొంకూరి నాగయ్య, జనార్ధన్, మాచర్ల అనిల్, మధు, సుమన్,రమేష్ ,శ్రీను,జటంగి లింగయ్య, అవిలయ్య, భూక్య మధు, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, అక్టోబర్ 24:-** సంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మాచారెడ్డీ మండల కేంద్రంలోని డ్రాగాన్ పండ్లతోట, కొత్త పల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్ పేట్ లోని వరి ధాన్యం కేంద్రం, మాచారెడీ లోని సారీ సెంటర్, లక్ష్మీ రావుల పల్లి లోని డైరీ ఫాం లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన కలిగిన డ్రాగన్ ఫ్రూట్స్ సాగు పై రైతులను ప్రమోట్ చేయాలని సూచించారు. కేవలం 45 రోజుల్లోనే పంట దిగుబడి వస్తుందని అన్నారు, తన ఎకరం పొలంలో పండిస్తున్న పంటను 2 టన్నుల డ్రాగన్ ఫ్రూట్ ను ఇప్పటి వరకు అమ్మి 3 లక్షల రూపాయలు సంపాదించామని లబ్ధిదారు యాసీన తెలిపారు. మహిళా సంఘం నుండి 3 లక్షల రూపాయలు రుణం తీసుకుని డ్రాగన్ ఫ్రూట్ సాగుచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒకసారి పంటను వేస్తే 20 సంవత్సరాల పాటు పంట వస్తుందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి లోని పట్టు పురుగుల యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అదే గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లు, చేపల పెంపకం చేపడుతున్న బోడ శ్రీకాంత్ తన తల్లి పేరున మహిళా సంఘం నుండి లక్ష రూపాయలు రుణం తీసుకుని పంటల సాగు చేసున్ననని తెలిపారు. సంవత్సరానికి సుమారు 5 నుండి ఆరు లక్షల రూపాయలు సంపాదిస్తున్నమని , తన కుటుంబ సభ్యులే పనులు చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం సొమార్ పేట్ లో ఐ.కే. పి. వారిచే వరి ధాన్యం కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని ఆర బెట్టి కేంద్రానికి తీసుకు వచ్చే విధంగా రైతులకు తెలియజేయాలని అన్నారు . గోదాం నిర్మాణానికి మహిళా సంఘానికి భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మాచా రెడ్డి గ్రామంలో మహిళా సంఘం నుండి, బ్యాంక్ లింకేజ్ క్రింద 3.75 లక్షల రుణం తీసుకొని సారీ సెంటర్, చెప్పుల దుకాణం నడిపిస్తున్న తస్లీమా బేగం దుకాణాన్ని కలెక్టర్ సందర్శించి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ రావుల పల్లె గ్రామంలోని తుమ్మ రవళి మహిళా సంఘం నుండి రుణం తీసుకొని పాల ఉత్పత్తి, వ్యాపారం ప్రారంభించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజూ 12 లీటర్ల పాలు తీస్తున్న మని, ప్రతీ పది రోజులకు రు. 7500/- సంపాదిస్తున్న మని తెలిపారు. బ్యాంకు లింకేజ్ క్రింద తీసుకున్న రుణాలను సద్వినియోగం



చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎంచుకొని ఆ దిశగా వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహ రావు , తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ , తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఏ మాత్రం సహించేది లేదు....

**– మండల అధ్యక్షుడు జై సాగర్ రావు**



లోకేశ్వరం అక్టోబర్ 24 గతవారం రోజుల క్రితం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన యువకులు బిజెపి నుండి పార్టీ మారారని మండల కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారు కనకాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన వారిలో ఒకరు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరారని అది కూడ అతను బిజెపి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నాడని అన్నారు ఒక వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరితే పదిమంది పార్టీలో చేరారు అపోవాలు చెయ్యడం సిగ్గుచేటని అన్నారు కాంగ్రెస్ పార్టీ కావాలనే బిజెపి పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తుందన్నారు పార్టీ పైన వ్యతిరేక ప్రచారం చేయడం సరైన తీరు కాదని నిరసిస్తూ అలాంటి వ్యతిరేక చర్యలు కాంగ్రెస్ నాయకులు మానుకోవాలని తీవ్రంగా ఖండించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి కుంభకోణాలకు కుటుంబ పార్టీకి మరో మారుపేరు అలాంటి కాంగ్రెస్ పార్టీ ఇటీవల సికింద్రాబాద్లోని కుమ్మరిగూడెంలోని దుర్గాదేవి యొక్క మరో రూపమైన ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహాన్ని ఒక మతోన్మాది ధ్వంసం చేసిన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దేనికి నిదర్శమని నాయకులు ప్రశ్నించారు,హిందువుల మీద హిందూ దేవాలయాల మీద మతోన్మాదుల దాడిని నిరసిస్తూ ఇలాంటి చర్యలకు మళ్లీ పాల్పడితే హిందువులంతా ఐక్యమై గట్టిగా బుద్ధి చెప్పే రోజు వస్తుందన్నారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జయ సాగర్ రావు,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నల్ల రమేష్, సభ్యత్వ కన్వీనర్ శిరం సుష్మ రెడ్డి, కొండాపురం రాజశేఖర్, భూమేష్,సంజీవ్, సంతోష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# గాన కోకిల అంజలికి ఘన సన్మానం



ముధోల్, అక్టోబర్ 24 మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న అంజలి గడ్పాలే మహారాష్ట్రలోని ప్రముఖ మరాఠీ టీవీ ఛానల్ స్టార్ ప్రవాహాలో ప్రసారం అవుతున్న మీ హొనార్ చోటే వస్తాద్ కార్యక్రమంలో సెమి ఫైనల్ వరకు చేరుకుంది. దీంతో ముధోల్ పేరు దేశవ్యాప్తంగా మారుమూగింది. కార్యక్రమంలో సెమి ఫైనల్ వరకు చేరుకొని ముధోల్ కు మొదటిసారిగా రావడంతో ప్రముఖ పిల్లల వైద్యులు ప్రవీణ్ తుప్తేవార్ దంపతులు, వివిధ వర్గాల ప్రజలు, యువకులు, స్థానిక నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులను సంపాదించుకోవడం గ్రామానికి గర్వకారణమన్నారు. మరిన్ని పోటీల్లో పాల్గొని సత్తా చాటాలని ఆకాంక్షించారు. గ్రామస్తుల ప్రేమాభిమానాలు- సన్మానాలు తనలో నూతన ఉత్సాహాన్ని పెంపొందించాయని అంజలి పేర్కొన్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు.

# సభ్యత్వం టార్గెట్ పూర్తి చేయాలని జిల్లా సభ్యత్వ ఇన్చార్జి. బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి తగు సూచనలు చేశారు



నేలకొండపల్లి అక్టోబర్ 24 బిజెపి నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ బూత్ లో పార్టీ సభ్యత్వం పై చర్చించడం జరిగింది ఈ నెల 29 వరకు సభ్యత్వం టార్గెట్ పూర్తి చేయాలని జిల్లా సభ్యత్వం ఇంచార్జి గా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మేకా సంతోష్ రెడ్డి. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు మండల పార్టీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మైనార్టీ మోర్చా స్టేట్ ఈసి నెంబర్ ఎస్.కె షరీఫుద్దీన్,పిట్టల సూరిబాబు, గెల్లా. చక్రపాణి, యాలిగేటి.నరసిహారవు,బాజా రామకృష్ణ ధారావత్ వీరు నాయక్, కందరబోయిన గోపి, ఆర్ నాగరాజు,పురాణం.దివాకర్,గెల్లా సాయి కుమార్,కొండ హర్ష కుమార్ తదితరులు పాల్గొన్నారు

# టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేద్దాం



**నారాయణపేట జిల్లా, ప్రతినిధి, అక్టోబర్ 24 :** టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా ప్రథమ మహాసభను విజయవంతం చేద్దామని జిల్లా కన్వీనర్, కోయిల్ కొండ నారాయణ రెడ్డి, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘు గణప, ఐజేయు మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు భీంసేన్ రావ్ కులకర్ణి, శ్రీనివాస్, ముజాహిద్ సిద్ధిఖీలు కోరారు. ఈనెల 27వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసన్ పల్లి రోడ్ లక్ష్మీ బ్యాంక్వేట్ హాల్ నందు ఆదివారం ఉదయం పది గంటలకు నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే ఐజేయు నారాయణపేట జిల్లా ప్రథమ మహా సభ విజయవంతం పై స్థానిక అంబేద్కర్ భవన్ లో జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పి యోగేష్ గౌతమ్, టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, నారాయణపేట ఎంఎల్ఏ పర్ణికా రెడ్డి, మక్తల్ ఎంఎల్ఏ వాకిట శ్రీహరి తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సభకు జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లైన ఇళ్ల స్థలాలు, కార్పొరేట్ విద్యా, వైద్యం ఇతర అంశాలపై చర్చించి వినతిని రాష్ట్ర నాయకత్వానికి విన్నవించనున్నట్లు తెలిపారు.
అనంతరం మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తాం

**– ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



వేములపల్లి, అక్టోబర్ 24 అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం వేములపల్లి, మండలాల్లోని గ్రామలలో గాలివానకు నేలకొరిగిన పంట పొలాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంట నష్టపోయిన రైతులందరూ ఎలాంటి అధైర్య పడుద్దని ఆయన కోరారు, పంటలు దెబ్బతిన్న పంట పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తక్షణమే నష్టపరిహారం అందేలా ప్రయత్నం చేస్తానని ఆయన రైతులకు సూచించారు. తక్షణమే నష్టపోయిన ప్రతి రైతు వివరాలను సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేస్తానని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి ఎల్ అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా యువనాయకుడు



ముధోల్: 24అక్టోబర్ ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తాండా గ్రామానికి చెందిన యువకుడు రాథోడ్ రామ్ నాథ్ కు భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పదవి వరించింది. బుధవారం ప్రభుత్వం భైంసా మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తు ఉత్తర్వులు జారీచేసింది. దీంతో ముధోల్ మండలం లోని ఎడ్ బిడ్ తండా కు చెందిన గిరిజన యువకుడు రామానాథ్ కు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి లభించింది. ఈ సందర్భంగా గురువారం భైంసా మార్కెట్ యార్డులో డైరెక్టర్ గా ప్రమాణం శ్రీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీలో సోషల్ మీడియా కన్వీనర్ గా తనదైన పార్టీలో చురుకుగా పాత్ర పోషిస్తూ,కార్యకర్తగా, యువకుడికి డైరెక్టర్ పదవి లభించడంపై పలువురు అభినందించారు.



చిన్నగూడూరు మండల కేంద్రంలో జిల్లా మత్స్య శాఖ అధికారి వీరన్న చిన్నగూడూరు మండల సొసైటీ చైర్మన్ కోలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శక్తిచెరువు తుమ్మడి చెరువు మూడు రకాల చేప పిల్లలని పోయడం జరిగింది **1,72,000** చేప పిల్లలని పోయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిు ముదిరాజులకు ముదిరాజుల అభివృద్ధికై పాటుపడుతున్నారని కోలా శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు బత్తిన రమేష్ సుధ గారి నాగేష్ గంగరబోయిన శీను నాగన్న గణేష్ కోల రవి దాసరి శ్రీనివాస్ ముదిరాజ్ సంఘం నాయకులు కోలభద్రయ్య చాట్ల రామచంద్రు చాట్ల ముత్తయ్య మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ

**– జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం నాయక్**



**లోకేశ్వరం అక్టోబర్ 24** లోకేశ్వరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా మాధ్యమిక విధ్యాదికారి జాజన్ పరశురాం నాయక్, గఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం. ప్రతి తరగతి గదిని సందర్శించారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటిస్తూ, విద్యార్థి జీవితంలో ఇంటర్ విద్య అనేది చాలా కీలకం అని, క్రమంతప్పకుండా కళాశాలకు హాజరై ఒక ప్రణాళిక బద్ధంగా రాబోయే పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. అంతేకాకుండా అధ్యాపకులు,చెప్పే క్లాస్లను సక్రమంగా వింటూ, ప్రశ్నించే తత్వం, ఎప్పటికప్పుడూ అధ్యాపకులతో సందేహాలను వినతి చేసుకునే విదానాన్న ఆలవర్చు కోవాలని, మన మందరం కూడా పేద, బడుగు, బలహీన వర్గాల వారిమని, తల్లితండుల కష్టాన్ని గుర్తించి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం అహర్నిషలు శ్రమించి ఉన్నంత స్థాయిలో స్థిరపడాలని సూచించారు,అపార అనుభవం గల ఆద్యాపకులు ఉండడం,మీ అదృష్టం అని వారి సేవలను ఎల్లవేళలా వినియోగించు కుంటూ ఏ పని,పాట,లేకుండా, హాజరు కాని మీ మితులని కళాశాలకు రప్పించే ప్రయత్నం చేయాలని, వారు సూచించారు అనంతరం అధ్యాపకులతో గంటసేపు సమువేశం నిర్వహించి విద్యార్థుల హాజరుశాతం పెంచుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద వహించి, పేద విద్యార్థులకు మంచి విద్యను అందించడానికి తమ క్షయశక్తుల కృషచేయాలని సూచించారు అనంతరం అద్యాపకుల సిలబస్ రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే గౌతమ్, ఎం ప్రమీల, జి శ్రీనివాస్, కే నవీన్, ఎం చిన్నయ్య,డి మహేందర్,జి సాయినాథ్, హరీష్,సిబ్బంది తదితరులు ఉన్నారు,

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

**– ప్రజలకు అవగాహన కల్పించిన సి ఐ పరశురామ్..**




ఘట్కేసర్,అక్టోబర్ 24 మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలను అప్రమత్తం చేస్తూ ఘట్కేసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరశురాం సైబర్ నేరగాల్లు చేస్తున్న మొసాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఘట్కేసర్ నుండి ఎదులాబాద్ వెల్లె రోడ్డులోగల భారత్ పెట్రోల్ బంక్ దగ్గర వాహనదారులకు పలు సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్లు బ్యాంక్ నుండి కాల్ చేస్తున్నామని చెప్పి ఆధార్ కార్డు, పాన్ కార్డు అప్డేట్ చేయాలి ఓటిపి చెప్పాలని ఫోన్ చేస్తే ఎలాంటి ఓటిపి లు చెప్పవద్దని, సైబర్ నేరగాల్లు వాట్సాప్ వీడియో కాల్ చేస్తారని వారిపట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అపరిచితుల ఫోన్ కాల్ల పట్ల జాగ్రత్త వహించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీకాంత్, పలువురు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**ముధోల్: 24 అక్టోబర్** ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజా మాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హ క్కును అర్హు లైన ప్రతి పట్టభద్రులు న మోదు చేసుకోవాలని భైంసా పట్టణ ఎమ్మెల్సీ కోకన్వీనర్ బండారి దిలీప్ తెలిపారు.గురు వా రం భైంసా పట్టణంలోని కిసాన్ గల్లి,నేతాజీ నగర్ కాలనీలో ఇంటింటా తిరుగుతూ కొత్త ఓటర్లను ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఓటు హక్కు నమోదు కోసం ఫారం- 18 ద్వారా డిగ్రీ మెమో,ఆధార్ కార్డు, ఫైల్ ఫో టోలను జిరాక్స్ జత చే సి తాసిల్దార్ కార్యాలయంలో అందజే యాలన్నారు. నవంబర్ 06 తేదీ లో పు పట్టభద్రులు దరఖాస్తులు చేసుకో వాలన్నారు. గత ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో టీచర్ ఎమ్మెల్సీ కో కన్వీనర్ కాసారీ ప్రవీణ్ తోపాటు తదితరులు పాల్గొన్నా రు

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థుల చదువులు ఎట్లా సిఎం గారు?

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల పై ప్రభుత్వ నిర్లక్ష్యం సరికాదు
- ప్రభుత్వాలు మారినా విద్యార్థుల జీవితాలు మారటం లేదు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి




వాస్తవ తెలంగాణ దినపత్రిక ప్రతినిధి పవన్ సంగారెడ్డి,. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయడానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులు చదువుకునేది ఎట్లా అని, ఫీజు బకాయిల విడుదల పై అనాడు రేవంత్ రెడ్డి చెప్పింది ఏంది నేడు చేస్తున్న జాప్యం ఏంటని ఫీజు బకాయిలను 27లోపు విడుదల చేయకపోతే చలో ఇందిరాపార్క్ నిర్వహిస్తామని వేలాది మంది విద్యార్థులతో హైదరాబాద్ దిగ్బంధనం చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి హెచ్చరించారు ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులతో కలిసి ఐటిఐ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కలెక్టరేట్ గేటు ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో పరమేశ్వర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇబ్బందులు, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ,పీజీ ఇంజనీరింగ్ ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు గత మూడు సంవత్సరాల నుండి ఫీజుబకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ చేసిన ప్రభుత్వం విడుదల చేయకుండా పెడచెవిన పెట్టడం సిగ్గు చేటనీ , అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుంది అని మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పిన ఆనాటి పీసీసీ అధ్యక్షుడు , నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు విద్యాశాఖ కూడా తన వద్దే పెట్టుకున్న విద్యాశాఖ కి నిధులు కేటాయించి విద్యార్థులకు ఖర్చు చేయడం లో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రంలో అనేక రకాల ఖర్చులు చేస్తూ అనేక చెల్లింపులు చేస్తున్న ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం సరికాదని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు టోకెన్ ఇచ్చినవి కాకుండా పెండింగ్ లో ఉన్న బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఫీజు బకాయిల విడుదల అయ్యే వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని చలో సచివాలయం నిర్వహిస్తామని దత్తు రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇసాక్,అశోక్,ప్రసాద్,ప్రవీణ్,లింగం తదితరులు .

## నైపుణ్యం ఉంటే ఉపాధి మీ చెంతే గీతం 'కోగన్ ఫ్యూజన్ ఫెస్ట్'లో స్పష్టీకరించిన అతిథులు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: ఎంపిక చేసుకున్న ఒక సాంకేతికత, అంశం లేదా రంగంలో భావి ఇంజనీర్లు నైపుణ్యం సాధిస్తే, ఉపాధే వారిని వెతుక్కుంటూ వస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో 'రోగన్ ఫ్యూజన్ ఫెస్ట్'ని బుధవారం ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సాంకేతిక చర్చ, ప్రాజెక్టుల ప్రదర్శనను కూడా ఏర్పాటుచేసి, విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి, వినూత్న ఆలోచనలను పంచుకోవడానికి ఒక వేదికను అందించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, పరిశ్రమ పోకడపై అభ్యాసం, ఆవిష్కరణలు, నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. టొమాటో పూర్వ సాంకేతికాభివృద్ధి ఇంజనీరు జి.బి. హర్షవర్ధన్, లేస్ అకాడమీ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరసింహ మిక్కిలినేని, స్కేలార్ ఆర్గానిక్ గ్రోత్ స్పెషలిస్ట్ స్వరూప్ వీఐటీబీ, కేఎల్ సాఫ్ట్-వేర్ ఇంజనీర్ వసంత కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొని, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అత్యాధునిక సాంకేతికతలు, కెరీర్ వృద్ధి. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్ ల్యాండ్ స్కేప్-పై వారి నైపుణ్యాన్ని పంచుకున్నారు. సాఫ్ట్-వేర్ రంగంలో ట్రెండింగ్ టెక్నాలజీలు, ఇంటర్న్-షిప్, జాబ్ మార్కెట్ -లపై అవగాహన కల్పించడమే గాక, విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు వినూత్న సాఫ్ట్-వేర్ ఆధారిత ప్రాజెక్టులను ప్రదర్శించి, వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను చాటి చెప్పారు. ప్రాజెక్ట్ ఎక్స్ పో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. మొత్తంగా, ఈ వేడుకలో పాల్గొన్న వారు వృత్తిపరమైన పరిచయాలను పెంచుకోవడానికి, తాజా సాంకేతిక పోకడలపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.

## బాలికపై సీఐ అత్యాచారయత్నం..

వరంగల్ జిల్లాలో ఓ బాలికపై సీఐ అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు కావడం కలకలం రేపుతోంది. వరంగల్ వడ్డేపల్లిలోని పీజీఆర్ లేక్వ్యూ టవర్స్‌లో ఉంటున్న రవికుమార్.. కాజీపేట సీఐగా పనిచేస్తున్నారు. సీఐ ఉంటున్న ఫ్లోర్‌లోనే ఓ బాలిక కుటుంబం నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో.. అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఫ్రెండ్‌తో మాట్లాడుతున్న ఆ బాలికను చూసిన సీఐ రవికుమార్.. అతనితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించి.. అతన్ని పంపించి ఇంట్లోకి రావాలని బెదిరించారని బాలిక తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. భయంతో బాలిక సీఐ ఇంట్లోకి వెళ్ళగా.. బెడ్‌రూంలోకి లాక్కెళ్లినట్లు చెప్తున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అత్యాచారయత్నం చేయడంతో సీఐ నుంచి తప్పించుకున్న బాలిక.. విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దాంతో.. కాజీపేట పోలీస్ స్టేషనల్ ఫిర్యాదు చేశారు. కంప్లైంట్ స్వీకరించిన కాజీపేట పోలీసులు.. సీఐ రవికుమార్‌పై లైంగిక వేధింపులు, పోక్సో కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే.. బాలిక ఆరోపణలను తీవ్రంగా ఖండించారు సీఐ రవికుమార్. బాలిక దారి తప్పినట్లు అనిపించడంతోనే హెచ్చరించేందుకు ప్రయత్నించినట్లు చెప్తున్నారు. అపార్ట్‌మెంట్ కారిడార్‌లో ఓ యువకుడితో బాలిక మాట్లాడుతుండగా మందలించానన్నారు అటు.. సీఐ రవికుమార్ ఫ్యామిలీ సైతం బాలిక ఆరోపణలపై మండిపడుతున్నారు. తమ కూతురు.. బాలిక ఇద్దరూ క్లాస్‌మేట్స్ కావడంతో ఆ చనువుతో తమ భర్త బాలికను మందలించారని.. దీనిలో వేరే ఉద్దేశ్యం లేదంటున్నారు సీఐ సతీమణి. ఇక.. ఘటనపై కేసు నమోదు చేసినప్పటికీ.. ఉన్నతాధికారుల ఆదేశాలతో పూర్తిస్థాయి విచారణ చేసేందుకు కాజీపేట పోలీసులు రంగంలోకి దిగారు.

## బిజేపీ సభ్యత్వం లో పాల్గొన్నా నాగారం చైర్మన్ చంద్రారెడ్డి...

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద జరిగినా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో నాగారం మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నక్క కిషోర్ గౌడ్ ,సూర్య శేఖర్ రెడ్డి, జూపల్లి నరేష్, పోతమ్‌చెట్టి వెంకటేశ్వర్లు, కర్ర వెంకటేశ్వర్లు సురేందర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ రమేశ్ ,నరేందర్ రెడ్డి ,మహిళా మోర్చా నుండి జ్యోతి ,శైలజ, బువనేశ్వరి ,మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయోడిన్ ఉప్పు ప్రాధాన్యతపై అవగాహన సమావేశం

బొల్లారం,వాస్తవ తెలంగాణ న్యూస్: ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సిబ్బందికి, మహిళలకు అయోడిన్ ఉప్పు వాడకం వల్ల కలిగే లాభాలను డాక్టర్ నిర్మల రెడ్డి వివరించారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల పిల్లల్లో సరైన పెరుగుదల, సంగ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.



## రాంపెక్స్ కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం

బొల్లారం,జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం బొల్లారం పారిశ్రామికవాడలోని రాంపెక్స్ పరిశ్రమ కార్మికులకు రాష్ట్ర కార్మిక నాయకులు వి. వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 9, 100 రూపాయల మెరుగైన వేతన ఒప్పందాన్ని కుదిర్చారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను కార్మిక శాఖ అధికారి రవీందర్ సమక్షంలో పరిశ్రమ కార్మికులకు అందజేశారు. కార్మిక సంక్షేమానికి కృషి చేస్తున్న నాయకులు వరప్రసాద్ రెడ్డికి పరిశ్రమ కార్మికులు ధన్యవాదాలు తెలిపారు.



## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం, సంగారెడ్డి జిల్లాలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్ రెండు విడుదల చేయలేకపోవడం సరికాదని తెలిపారు అధికారులు విన్నవించిన వాటిక లేదని ఆరోపించారు కలెక్టర్ ఏవో పరమేశ్వర్ కు వినతిపత్రం సమర్పించాం. విద్యార్థులకు పిఎంఆర్ మెంట్ లేకపోవడంతో విద్యార్థులు ఎలా చదువుకోవాలి %అఅ% అనేది గవర్నమెంట్ కు తెలవాలని ఆయన తెలియజేశారు. రెండు మూడు లక్షలు జీతాలు లేపుతున్న గౌన్లను ఉద్యోగస్తులు లేదని ఆయన తెలిపారు ఇలాంటి అప్పుడు విద్యార్థులకు ఇబ్బంది పెట్టకుండా అన్ని ప్రీవియస్ రెంటు విద్యార్థులకు జీతభత్యాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు



## అయోడిన్ ఉప్పు ప్రాధాన్యతపై అవగాహన సమావేశం



బొల్లారం,జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్: ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సిబ్బందికి, మహిళలకు అయోడిన్ ఉప్పు వాడకం వల్ల కలిగే లాభాలను డాక్టర్ నిర్మల రెడ్డి వివరించారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల పిల్లల్లో సరైన పెరుగుదల, సంగ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794